క్లుప్తంగా

నేడు ఘంటసాల సంగీత విభావరి

తెనాలి: గంధర్వ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా పట్టణానికి చెందిన భారతీయ సాహితీ సంస్కృత వేదిక శ్రీ కళారంజని ఆధ్వర్యంలో ఆదివారం సంగీత విభావరిని నిర్వహించనున్నారు. కవిరాజ పార్కులోని వీజీకే భవన్‌లో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుంది. అపర ఘంటసాలగా పేరొందిన వై.ఆర్. శాస్త్రి తన గానకళా కౌశలంతో ప్రేక్షకులను రంజింపజేస్తారని అధ్యక్షురాలు డాక్టర్ కేఎస్ఎల్ పద్మావతీదేవి, కార్యదర్శి గోనుగుంట్ల మురళీకృష్ణ తెలియజేశారు.

పేదలకు అల్పాహారం పంపిణీ

తెనాలి అర్బన్: మహా శివరాత్రి పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నేత పెసర్లంక రమణ ఆధ్వర్యంలో శివాలయం వద్ద ఉన్న యాచకులు, పేదలకు శనివారం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నేత తట్టుకుళ్ల అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులు దృష్టి సారించాలి

కొల్లూరు : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులు దృష్టి సారించాలని తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణ రావు చెప్పారు. కొల్లూరు జగనన్న కాలనీలో శనివారం లబ్ధిదారులు, గ్రామ వలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అందజేస్తున్న రూ. 1.80 లక్షలకు తోడు డ్వాక్రా సంఘాల సభ్యులకు అదనంగా మరో రూ. 50 వేలు రుణం అందిస్తున్నట్లు చెప్పారు. దశల వారీగా ప్రభుత్వం నుంచి అందే నగదు, నిర్మాణానికి అవసరమైన సామగ్రి పంపిణీ గురించి వలంటీర్లు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఈఓ బి. మల్లికార్జున పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ

వెల్లటూరు(భట్టిప్రోలు): మండలంలోని వెల్లటూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో కోటిపల్లిలో కొలువైన శ్రీ సత్యజ్ఞాన ప్రసూనాంబ సహిత సోమశేఖరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా శనివారం భక్తులకు తీర్థ ప్రసాదాలు, పులిహోర, తాగునీరు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రీజియన్ చైర్మన్ సీహెచ్. రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. టీమ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ, ప్రోగ్రాం ఆఫీసర్స్ నంబూరు నాగభూషణరావు, గోలి చంద్రయ్య, నంబూరి తేజ, వెల్లటూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడు నాగళ్ల ఆంజనేయులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడి

కొల్లూరు: కోడి పందేల శిబిరంపై శనివారం పోలీసులు దాడులు చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. గాజుల్లంక నుంచి పోతార్లంక మార్గం వెంబడి కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో ఏఎస్ఐ కొండవీటి బాబూరావు సిబ్బందితో దాడులు చేశారు. ఏడుగురితో పాటు రెండు కోళ్లు, రూ. 3 వేలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని తెనాలి కోర్టుకు హాజరుపర్చనున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

రేపల్లె రూరల్: చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పిరాట్లంక జెడ్పీ హైస్కూలు ఆవరణలో కల్చరల్ అండ్ లిటరరీ కాంపిటేషన్ ఫర్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలకు లెవన్ అండ్ స్నూస్, పిరమిడ్ గ్లాస్సెస్, బకెట్ ఇన్ ది బాల్, ఐడెంటీ ది నంబర్స్, బొమ్మలను గుర్తించటం తదితర ఆటల పోటీల్ని నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చైల్డ్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ సందర్శించిన గృహ నిర్మాణ శాఖ పీడీ

పెనుమర్రు(వేమూరు): మండలంలోని పెనుమర్రు గ్రామంలో జగనన్న కాలనీ శనివారం బాపట్ల జిల్లా గృహ నిర్మాణం ప్రాజెక్ట్ అధికారి ప్రసాద్ సందర్శించారు. అనంతరం లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ కొక్కిలగడ్డ సుమతి, డీఈ రవి కుమార్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఖాతాదారుల సౌకర్యార్థం విస్తృత సేవలు

చెరుకుపల్లి: ఖాతాదారుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విస్తృత సేవాల్ని అందిస్తోందని, వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆ బ్యాంక్ జనరల్ మేనేజర్ నారాయణశర్మ సూచించారు. మండలంలోని కావూరు రైతుభరోసా కేంద్రం ఆవరణలో శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆరుంబాక శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారులకు రాత్రి శిబిర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణశర్మ మాట్లాడుతూ ఆరుంబాక బ్రాంచి ద్వారా ఒక్క కావూరు గ్రామంలోనే స్వయం సహాయక సంఘాలకు ఇప్పటిదాకా రూ. 10కోట్లతో పాటు వివిధ రుణాల్ని కూడా మంజూరు చేశామని చెప్పారు. ఆరుంబాక బ్రాంచి మేనేజర్ ఎస్. సత్యవతి మాట్లాడుతూ గ్రామంలో మొండి బాకీలు పెద్దగా లేవని, ఖాతాదారులంతా సక్రమంగా సకాలంలో చెల్లించి రుణాలు పొందుతున్నారని తెలిపారు. డెప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి, రీజినల్ మేనేజర్ సర్వశ్రీ ప్రసాద్, సర్పంచ్ చెల్లి జ్యోతి పాల్గొన్నారు.

ఆదుకో శివయ్యా.. మమ్మాదుకో శివయ్యా..


సంగమేశ్వరస్వామి దేవస్థానంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దంపతులు, కుమారుడు


పాత శివాలయంలో నాగేంద్రుని పుట్టవద్ద పూజలు చేస్తున్న భక్తులు


జెముడుబాడులోని లింగోద్భవస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకారంలో స్వామి

- వైభవంగా శివరాత్రి వేడుకలు
- శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

తెనాలి టౌన్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణ, రూరల్ గ్రామాల్లో శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని గంగానమ్మపేట పాత శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. మారీసుపేటలోని శివాలయం, రామలింగేశ్వరపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయం, చినరావూరులోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. గంగానమ్మపేట శివాలయంలో నాగేంద్రుడి పుట్టవద్ద పూజలు నిర్వహించారు. పాత శివాలయంలో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఆలయంలో పూజలు జరిపారు. రూరల్ మండలం నందివెలుగులోని శ్రీఅగస్తేశ్వర స్వామి ఆలయంలో, కాజీపేటలోని ఆలయంలో, కొలకలూరిలోని అగస్తేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. కార్యక్రమాల్ని ఆయా ఆలయాల కార్యనిర్వహణ అధికారులు పర్యవేక్షించారు.

మహాత్మా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

శివరాత్రి పర్వదినం సందర్భంగా కొల్లావారి వీధిలోని మహాత్మా సేవా శాంతి ఆశ్రమంలో ఎస్వీ యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయులు కుర్రా శ్రీనివాస


అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

రావు పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కుటుంబ ప్రత్యేక పూజలు

తెనాలి రూరల్: శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు హోరెత్తాయి. మహా శివరాత్రి సందర్భంగా ప్రతి శివాలయంలోనూ ప్రత్యేక పూజాదికార్యక్రమాలను నిర్వహించారు. తెనాలి మండలం సంగం జాగర్లమూడిలోని సంగశ్రీ బాలత్రిపుర సుందరీ సమేత శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని బలిహరణ, స్వామికి లింగోద్భవకాల అభిషేకం చేశారు. గ్రామం నుంచి భక్తులు తలంబ్రాల్ని ఆలయానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం ఎదురుకోలు, రాత్రికి సంగమేశ్వర, పాపవినాశేశ్వర, వీరభద్రస్వామి దివ్య కల్యాణ మహోత్సవాల్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సంగమేశ్వరస్వామిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ఈవో వి.పద్మ, అర్చకులు


మారీసుపేట శివాలయంలో భక్తులకు హారతి ఇస్తున్న అర్చకులు

స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శివకుమార్ దంపతులు పట్టు వస్త్రాలను బహూకరించారు. అనంతరం బాపట్ల జిల్లా అమృతలూరు మండలం గోవాడలోని శ్రీబాలకోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

ఉత్సవాల సందర్భంగా పటిష్ట బందోబస్తు

తెనాలి మండలం జంగం జాగర్లమూడిలో జరుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే మార్గం కమ్మమూరు కాల్వ కట్టపై ఉండడం, భక్తులు అధిక సంఖ్యలో హాజరవనున్న నేపథ్యంలో రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. గ్రామంలో ఏటా మహాశివరాత్రి మరుసటి రోజు స్వామి రథోత్సవాన్ని విశేషంగా నిర్వహిస్తారు. రథాన్ని శనివారం సాయంత్రం ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ఆదివారం రాత్రి వరకు గ్రామంలో బందోబస్తు విధుల్లో తమ సిబ్బంది ఉంటారని ఎస్ఐ తెలిపారు.

నవ గ్రహాలకు పెద్దఎత్తున పూజలు

కొల్లిపర: మహా శివరాత్రి పురస్కరించుకొని శనివారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 300 సంవత్సరాల తర్వాత శివరాత్రి రోజునే శని త్రయోదశి రావడంతో భక్తులు నవ గ్రహాలకు పెద్దఎత్తున పూజలు చేశారు. జెముడుబాడులోని శ్రీగంగా పార్వతీ సమేత లింగోద్భవ స్వామి ఆలయంలో భక్తులు ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామికి అభిషేకం అనంతరం అర్చకులు ప్రత్యేక అలంకారం చేశారు. శనిత్రయోదశి సందర్భంగా నవగ్రహాలకు భక్తులు తైలాభిషేకం చేసి, దానాలు చేశారు. ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు రద్దీ


జంగం జాగర్లమూడిలో బందోబస్తు నిర్వహిస్తున్న రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది

వడ్డెర సంక్షేమ కమిటీ సభ్యురాలిగా ఆదిలక్ష్మి

తెనాలి: జిల్లాస్థాయి వడ్డెర సంక్షేమ కమిటీ సభ్యురాలిగా తెనాలికి చెందిన దేరంగుల ఆదిలక్ష్మి నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఈ కమిటీ జిల్లా ఎస్పీ సహా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సభ్యులుగా ఉంటారు. వీరితోపాటు మరో నలుగురిని నామినేట్ చేస్తారు. ఈ కోటాలో దేరంగుల ఆదిలక్ష్మికి సభ్యత్వం లభించింది. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా శనివారం ఈ నియామక పత్రాన్ని ఆదిలక్ష్మి అందుకున్నారు. తన నియామకానికి సహకరించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ కమిటీ అధ్యక్షుడు కోలా


ఆదిలక్ష్మికి నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

వాసు, పార్టీ నేతలు బూరెల దుర్గాప్రసాద్, టెక్స్ బాల, సిరికృష్ణ ఉన్నారు.

కమనీయం... ముక్తేశ్వరుని కళ్యాణం

రేపల్లె రూరల్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మోర్తోటలో గల ముక్తేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామికి అభిషేకాలు జరిపారు. ముక్తేశ్వరస్వామి, పార్వతీ అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి రాత్రి ఆలయ ఆవరణలో వేదమంత్రాలు, మేళతాళాల నడుమ కల్యాణాన్ని అర్చకుడు సురేష్‌శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులు అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నల్లవరపు నాగయ్య, సర్పంచ్ కాసాని కృష్ణకుమారి, ఆలయ చైర్మన్ రాజా మాణిక్యారావు సిద్ధార్థ వెంకట మార్కండే



మోర్తోట ముక్తేశ్వరస్వామి ఆలయంలో కల్యాణాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

యరావు బహదూర్, ఆలయ కమిటీ సభ్యులు మద్ది పద్మజ, తోట రాంబాబు, నాగిడి వెంకటేశ్వరరావు, గాలి కృష్ణకుమారి, కేసన శ్రీనివాసరావు, కొత్తపల్లి ఏకాంబరేశ్వరరావు, పాల్గొన్నారు.

తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో మంత్రి ఉషశ్రీ చరణ్ పూజలు

తాడికొండ: రాష్ట్ర మంత్రి ఉష శ్రీ చరణ్‌తో కలిసి తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం శైవక్షేత్రంలో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని శివాలయాల్లో ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గుంటూరులోని దేవాపురం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయంలో జెండా వందనం చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మేడికొండూరు మండలం పేరేచర్ల శైవక్షేత్రంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకొని భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని తాడికొండ మండలం బడేపురం గ్రామంలోని భవానీ పీఠంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నిర్విఘ్నంగా అఖండ నాదోపాసన


నాదోపాసనలో డాక్టర్ లోకనాథశర్మ

తెనాలి: మహా శివరాత్రి సందర్భంగా స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీగంగాపార్వతీ సమేత శ్రీరామేశ్వరస్వామి దేవస్థానంలో విశ్వశాంతి, లోకకళ్యాణార్థం అఖండ నాదోపాసన మహాయజ్ఞం నిర్విఘ్నంగా జరిగింది. పట్టణానికి చెందిన ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు 'కలైమామణి' డాక్టర్ తాడేపల్లి లోకనాథశర్మ ఈ యజ్ఞాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఆలయ ప్రాంగణంలోని లలితా ధామంలో ఉదయం 8 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస రెడ్డి, బ్రాహ్మణ పరిషత్, తెనాలి ప్రధాన కార్యదర్శి పోతావఝల పురుషోత్తమశర్మ విద్వాంసుడు డాక్టర్ తాడేపల్లి లోకనాథశర్మకు పుష్పమాల వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పట్నుంచి రాత్రి ఏడు గంటల వరకు 11 గంటలపాటు ఏకధాటిగా నాదోపాసన కొనసాగింది. 79 ఏళ్ల వయసులో సంగీతాన్ని ఒక తపస్సులా భావిస్తూ, నాదోపాసన యజ్ఞాన్ని ప్రతి విపత్తులోనూ చేపడుతున్న లోకనాథశర్మను దేవాలయానికి వచ్చిన భక్తులు అభినందించారు.

నేచర్ ఇండెక్స్‌లో ఏపీ ఎస్ఆర్ఎంకు స్థానం

మంగళగిరి: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయిలో పేరున్న నేచర్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో 45వ స్థానం లభించింది. ఇండియాలో పేరున్న పలు విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, ఎన్ఎస్ఐటీలు, జాతీయ పరిశోధనా సంస్థల నుంచి ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురితమైన పరిశోధనా పత్రాలను పరిగణనలోకి తీసుకుని నేచర్ ఇండెక్స్ తాజాగా ర్యాంకుల్ని ప్రకటించింది. ఇందులో ఓవరాల్‌గా 45వ ర్యాంకును దక్కించుకున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రైవేటు యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 4.16 వాటాతో 3వ స్థానాన్ని దక్కించుకుంది. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రొఫెసర్లుగా పని చేస్తున్న ప్రొఫెసర్ రంజిత్ థాపా(ఫిజిక్స్), డాక్టర్ షోజీ, డాక్టర్ మహేశ్ రవ్వా (కెమిస్ట్రీ), డాక్టర్ అమిత్ చక్రవర్తి(ఫిజిక్స్), డాక్టర్ పంకజ్ భల్లా(ఫిజిక్స్), డాక్టర్ నిమై మిత్రా(కెమిస్ట్రీ)లకు చెందిన 11 పరిశోధన పత్రాలు ప్రపంచ ప్రాముఖ్యత సంతరించుకున్న జర్నల్స్ ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధన పత్రాలన్నీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్, కెమికల్, ఎర్త్ సైన్స్‌లకు సంబంధించినవి. మొత్తం 82 జర్నల్స్ క్రోడీకరించి అందులో విశిష్టమైన పరిశోధనా పత్రాలను ఎంపిక చేశారు. అమెరికా కేంద్రంగా వివిధ యూనివర్సిటీల పరిశోధనలు, ప్రొఫెసర్ల పరిశోధన పత్రాలు, వాటిలోని సైంటిఫిక్ విలువలను గుర్తించి ఏటా నేచర్ ఇండెక్స్ ర్యాంకులను కేటాయిస్తుంది. ఈ నేపథ్యంలో ఈసారి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఇండియాలోని ప్రైవేటు యూనివర్సిటీల్లో 3వ స్థానం లభించడం విశేషం. ఇండియాలోని గుర్తింపు కలిగిన పలు యూనివర్సిటీలు, ఐఐటీలకు లభించని ఉత్తమ ర్యాంకులు ఏపీ ఎస్ఆర్ఎంకు లభించడం అభినందనీయమని యూనివర్సిటీ ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిశోధన పత్రాల్ని పంపిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లకు ఏపీ ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇది ఏపీ ఎస్ఆర్ఎంకు దక్కిన అరుదైన గౌరవమని అభిప్రాయపడ్డారు.

ఉచిత వైద్యశిబిరంలో 3వేల మందికి పరీక్షలు

తాడేపల్లి రూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని నులకపేట శివకేశవ నగర్‌లోని చైతన్య తపోవన్ రజతోత్సవాల సందర్భంగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడలోని ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో మూడు వేల మందికి పైగా పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ వావిలాల రజనీకాంత్‌శర్మ, వైద్యులు డాక్టర్ రవితేజ, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ మణికుమార్, డాక్టర్ సందీప్, డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కర్ణాటక బ్యాంకు శతాబ్ది వేడుకలు

తెనాలి: కర్ణాటక బ్యాంకు ఆవిర్భవించి శత వసంతాలు అయిన సందర్భంగా ఆ బ్యాంకు తెనాలి బ్రాంచిలో శనివారం శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని మెయిన్ రోడ్డులో గల బ్రాంచిలో నిర్వహించిన వేడుకల్లో కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డీఎల్ కాంతారావు, స్థానిక వ్యాపారవేత్త రాము, అర్బన బ్యాంక్ మాజీ చైర్మన్ మంగమూరి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. బ్రాంచి మేనేజరు ఎం.సుధీర్ మాట్లాడుతూ వందేళ్ల క్రితం ఏర్పాటైన కర్ణాటక బ్యాంకు మంగళూరు కేంద్రంగా 902 బ్రాంచీలతో నడుస్తోందని చెప్పారు. బ్యాంకు మొత్తం టర్నోవరు రూ.1.47 లక్షల కోట్లుగా చెప్పారు. తెనాలిలో ఆరేళ్ల


జ్యోతి ప్రజ్వలనలో కాంతారావు, సుధీర్ తదితరులు

క్రితం బ్రాంచి ఏర్పాటుకాగా, ఖాతాదారుల ఆదరణతో రూ.50 కోట్ల టర్నోవరుతో పని చేస్తోందని తెలియజేశారు. డిపాజిట్లు రూ.16.5 కోట్లు కాగా, రుణాలు రూ.37 కోట్లు ఉన్నాయని చెప్పారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డీని కల్పిస్తున్నామని వివరించారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

తాడికొండ: మండల కేంద్రమైన తాడికొండలో మండల పరిషత్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రెయిన్‌ల నిర్మాణానికి సర్పంచి తోకల సరోజినీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన శరవేగంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్‌ప్రధాన కార్యదర్శి తోకల నరసింహారావు, ఎంపీటీసీలు పాలడుగు దేవదాసు, నాయకులు షేక్ మొహిద్దీన్, జర్జీష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆత్మీయ సమావేశం

మంగళగిరి: గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు పట్టణ, రూరల్ కోఆర్డినేటర్లు మునగాల మల్లేశ్వరరావు, అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఈద్గా కమ్యూనిటీ హాల్ ఆవరణలో నిర్వహించనున్న సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు.

గోవాడకు పోటెత్తిన భక్తులు

గోవాడ(వేమూరు): గోవాడ బాలకోటేశ్వరస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి దేవ దేవుడి దర్శనానికి క్యూ కట్టారు. ట్రాక్టర్లు, ఎద్దులు బండ్లతో దేవుని దర్శనం కోసం వచ్చారు. జిల్లాలో వివిధ గ్రామాల నుంచి భక్తులు రావడంతో అదుపు చేసేందుకు పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు అన్నదానాలు నిర్వహించాయి.


స్వామిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

రంగస్థల నటుడు ఉమామహేశ్వరరావుకు సన్మానం



తెనాలి అర్బన్: ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం కొత్తపేటలోని పెన్షనర్స్ హాలులో చర్చను నిర్వహించారు. ఎన్టీఆర్ రంగస్థల జీవితంపై పోలవరపు జనార్దనరావు, వెలగా సుభాష్ చంద్రబోసు ప్రసంగించారు. అనంతరం వారితో పాటు ప్రముఖ పౌరాణిక రంగస్థల కళాకారుడు అమ్మిశెట్టి ఉమామహేశ్వరరావును కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, తాడిబోయిన హరిప్రసాద్, కానుమాను కనక రాంబాబు, ఈదర వెంకట పూర్ణచంద్, అత్తోట శరత్‌బాబు, కంచర్ల ఏడుకొండలు పాల్గొన్నారు.